


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 31 జూలై 2025 10 పేజీలు


### ప్రత్యేక నిధులతో
# సహకార సంఘాల అభివృద్ధి
## - రైతులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు
## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో నిర్మించిన ఎరువుల గోధంను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఇందిర మహిళ శక్తి పథకంలో భాగంగా విఘ్నేశ్వర గ్రామైక్య సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల గోధంను,ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను ప్రభుత్వ విప్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రైతులకు సంబందించిన ఎరువులు విత్తనా లకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. గతంలో రైతులు పడుతున్న సహకార సంఘాలు రైతుల పక్షాన పని చేస్తాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహకార సంఘాల ద్వారా ప్రత్యేక చొరవ తీసుకుతుందని, వాటి ద్వారానే రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. రాజ శేఖర్ రెడ్డి గతంలో సహకార సంఘాల పాత బకాయిలను రద్దు చేసారని అన్నారు. నేడూ వాణిజ్య బ్యాంక్ లంతో పాటు సహకార సంఘాలు పోటిపడుతు న్నాయంటే (మిగతా 2లో)



### రూ 7 వేలు లంచం తీసుకుంటూ
# ఏసీబీకి చిక్కిన పంచాయతీరాజ్ ఏఈ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కాంట్రాక్టర్‌కు పెండింగ్ బిల్లు చెల్లింపుల కోసం సర్టిఫికెట్ జారీ చేయడానికి లంచం డిమాండ్ చేసిన పంచాయతిరాజ్ క్వాలిటీ కంట్రోల్ విభాగం ఏఈ అనీల్ కుమార్ బుధవారం రూ 7,000 లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. ఏసీబీ డిఎస్పీ విజయ్ తెలిపిన వివరాల ప్రకారం కోరుట్లకు చెందిన కాంట్రాక్టర్ వెంకటేశం మాధాపూర్‌లో, కోరుట్ల ఆర్డీవో కార్యాలయ ప్రహారీ గోడ నిర్మాణం పనులకు గాను 23 లక్షల బిల్లు కోసం ఏఈ అనీల్ కుమార్ 18 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశాడు. సుమారు నాలుగు సంవత్సరాలుగా బిల్లులు పెండింగ్లో ఉండగా ఏఈ లంచం డిమాండ్ చేయడంతో బాధిత కాంట్రాక్టర్ వెంకటేశం ఏసీబీ ని





ఆశ్రయించాడు. వారి సూచన మేరకు రూ 10,000 ఒప్పందం కుదుర్చుకోగా ఇటీవల రూ 3000 డబ్బులు కాంట్రాక్టర్ వెంకటేశం నుండి తీసుకున్నాడు. మిగతా రూ 7000 లంచం తీసుకుం టుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితున్ని అదుపులోకి తీసుకుని ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టనున్నట్టు ఏసీబీ డిఎస్పీ విజయ్ తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా తెలిపారు.

### నిబంధనల ప్రకారం పశు కళ్యాణ్
# సమితి ఏర్పాటు చేయాలి
## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
## - పశు కళ్యాణ్ సమితి ఏర్పాటుపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

నిబంధనల ప్రకారం పశు కళ్యాణ్ సమితి ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝఅన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పశు కళ్యాణ్ సమితి ఏర్పాటుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిఒచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,ప్రభుత్వ ఆసుపత్రులలో రోగుల సంక్షేమం కోసం జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీ మేరకు పశు కళ్యాణ్ సమితిని వెటర్నరీ ఆసుపత్రుల పర్యవేక్షణ, పశువుల సంక్షేమం నిమిత్తం పశు కళ్యాణ్ సమితి ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.పశు కళ్యాణ్ సమితిను జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కన్వీనర్‌గా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కమిటీలో ప్రతి పంచాయతీ నుంచి డి.పి.ఓ. ను, అదే విధంగా జిల్లా పరిధిలో ఉన్న 4 ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన 13 మండలాలకు 13 మంది సభ్యులను నియమించాలని, పశుసంవర్ధక శాఖ (మిగతా 2లో)



# నాణ్యమైన వైద్య సేవలు అందించండి
## - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం జిల్లాలోని కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించారు.ఈ సందర్భంగా ఓపీ (మిగతా 2లో)



# పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించాలి
## - గణేష్ ఉత్సవాలు, లోకల్ బాడీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలి
## - హాఫ్ ఇయర్లీ క్రైమ్ మీటింగ్ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్





**సూర్య జగిత్యాల**

పెండింగ్ కేసులను సమీక్షించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని, గణేష్ ఉత్సవాలు, లోకల్ బాడీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా (మిగతా 2లో)

# ప్రత్యేక నిధులతో సహకార సంఘాల అభివృద్ధి

(మొదటి పేజి తరువాయి)

అది అనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కల్పించిన వేసులుబటన్నారు. గతంలో మక్కలకు కూడ మద్దతు ధర కల్పించడం జరిగిందని రైతులకు ఉచిత విద్యుత్ అందజేయడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు సుమారు 1 లక్షా పై చిలుకు నిధులు రైతులకు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. ఏక కాలంలో రుణమాఫీ, సన్నం వడ్లకు 500 బోనస్, ఒకే టోకెన్ లో రైతూ భరోసా వంటి అనేక కార్యక్రమాలను అందజేయడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఎరువుల కొరత లేదన్నారు. మూడు రోజుల క్రితం మహిళ తల్లులకు చందుర్తి మండలం నర్సింగపూర్ గ్రామంలో,కోనయపల్లి లో ఎరువుల దుకాణాలు ప్రారంభం చేయడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో మహిళను కోటీశ్వరులు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం 21 వెల కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ప్రతీ గ్రామంలో మహిళ సంఘం బిల్డింగ్ నిర్మాణం చేస్తానని తెలిపారు. నూకలమర్రి గ్రామంతో 1995 నుండీ అనుబంధం ఉందని గుర్తు చేశారు. రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా నూకలమర్రి గ్రామంలో నూతన సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.లిఇందిరమ్మ ఇల్లు పరిశీలనలి నూకలమర్రి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారురాలు దివ్య ఇల్లును ప్రభుత్వ విప్ సందర్శించారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ విప్ కృషితో గత 5 సంవత్సరాల స్వంత ఇంటి కల నెరవేరిందని సంతొషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ రొండి రాజు, ఫ్యాక్స్ ఛైర్మెన్ తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు వకులబరణం శ్రీనివాస్,వైస్ చైర్మన్, డైరక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించాలి

(మొదటి పేజి తరువాయి)

భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో ఈ సంవత్సరం గడిచిన 6 నెలలో అన్ని పోలీస్ స్టేషన్లు, ఇతర కార్యాలయాల పనితీరుపై, అన్ని రకాల నేరాల హెచ్చుతగ్గులపై అర్ధ వార్షిక సమీక్ష నిర్వహించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఏ నేరాలు పెరిగాయో వాటి కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపైనా సమీక్షించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాటాడుతూ గడిచిన ఆరు నెలల్లో పోలీస్ స్టేషన్ యొక్క పనితీరును, కేసుల చెదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ రానున్న ఆరు నెలల్లో మరింత దృఢ నిశ్చయతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. డిఎస్పి లు, సి. ఐ లు తమ పరిధిలో ఉండే పోలీస్ స్టేషన్ లలో నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్.ఐలకు కేసుల దర్యాప్తు కు సంభందించి సూచనలు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా మహిళల భద్రతే లక్ష్యంగా పని చేయాలని మహిళలు చిన్నపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ,ఎలాంటి దాడులకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నేర నియంత్రణలో బాగంగా సొసైటీ పర్ పబ్లిక్ సేఫ్టీ లో బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో,గ్రామాలలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. రాబోవు రోజులో కురిసే వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్దంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని అన్నారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలి.వచ్చె నెలలో ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, ఎస్.ఐ లు, ఇన్ స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిబద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. మండపాల్లో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు.రాబోవు లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణకు అధికారులు,సిబ్బంది సన్నద్ధంగా ఉండాలి.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటినుండే తగిన కార్యాచరణ ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ఎన్నికల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కింద కేసులు నమోదు అయన వ్యక్తులు, భూతగాదాల విషయంలో, పాత కక్షలు మనసులో పెట్టుకుని నేరాలు చేసేవారిని, నేర స్వభావం కలిగిన వ్యక్తులను పోలీస్ స్టేషన్ ల వారిగా గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ ఓపెన్ చేయాలని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అక్రమ వ్యాపారాలు పై నిఘా ఉంచాలి.జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి పోలీసు అధికారుల సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలు అయిన మట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా, పి డి ఎస్ రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి.జిల్లా నందు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏవిధమైన చర్యలను తీసుకోవడం వలన ప్రమాదాలు తగ్గుతాయో అధికారులతో చర్చించారు. రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశాని సంబదిత అధికారులు కలిసి విజిట్ చేయాలనీ, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ యొక్క సమావేశంలో డిఎస్పీలు వెంకటరమణ,రఘు చంధర్, రాములు, వెంకట రమణ, డిసిఆర్బి, ఎస్ బి, ఐటీ కోర్, సిసిఎస్ , ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్అలీఖాన్,రఫీక్ ఖాన్, శ్రీనివాస్, రిజర్వ్ ఇనస్పెక్టర్ వేణు, సి.ఐ లు,సుధాకర్ , టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ ,రామ్ నరసింహారెడ్డి,సురేష్ , ఎస్.ఐ లు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అద్వితా ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఆధునిక క్రీడా ప్రాంగణాల ఘన ప్రారంభం

సూర్య కరీంనగర్



అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల శారీరక, మానసిక వికాసాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్మించిన ఆధునిక క్రీడా ప్రాంగణాలను శ్రద్ధా భరితంగా ప్రారంభించింది. ఈ కొత్త మౌలిక సదుపాయాల్లో సీనియర్ స్కూల్‌కు సాఫ్ట్‌బాల్ (softball) గ్రౌండ్, వాలీబాల్ కోర్ట్, అన్ని స్థాయిల విద్యార్థుల కోసం బ్యాడ్మింటన్ కోర్టులు ఉన్నాయి. ప్రైమరీ, ప్రీ–ప్రైమరీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన జిగ్–జాగ్ రన్, హర్డిల్స్ ట్రాక్, క్లోజ్ జంప్ ముద్రణలు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమాన్ని చైర్మన్ కోమరయ్య సౌగాని, డైరెక్టర్ అనుదీప్ సౌగాని సాఫ్ట్‌బాల్ , వాలీబాల్, బ్యాడ్మింటన్ ఆటలతో ఆరంభించి, కార్యక్రమానికి ఉత్సాహాన్ని కలిగించారు. ఇది పాఠశాలలో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించడానికి గొప్ప సంకేతంగా నిలిచింది. ఈ సందర్భంగా చైర్మన్ కోమరయ్య సౌగాని క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు వ్యక్తిత్వ వికాసం, సహనం, నాయకత్వ గుణాలను పెంపొందించేందుకు ఎంతో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. డైరెక్టర్ అనుదీప్ సౌగాని ప్రతి విజేత ఒకప్పుడు ప్రారంభ స్థాయిలో ఉండేవారేనని తెలియజేస్తూ, విద్యార్థులు ప్రతి మైదానాన్ని తమ విజయాల కోసం మెట్టుగా భావించాలని సూచించారు.ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీం తో పాటు అధ్యాపకులందరూ ఈ కార్యక్రమంలో క్రియాశీలంగా పాల్గొని, విద్యార్థులతో కలిసి కొత్త మైదానాలను పరిశీలిస్తూ తమ ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. వారి ప్రోత్సాహం, భాగస్వామ్యం ఈ ప్రారంభాన్ని మరింత ప్రత్యేకంగా మార్చింది. ఈ మౌలిక సదుపాయాల ప్రారంభంతో, అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ విద్యతో పాటు క్రీడా అభివృద్ధిలో కూడా శ్రేష్ఠతను లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోంది.

# పేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం

- లక్ష రూపాయల చెక్కు అందజేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.

సూర్య రాజన్న సిరిసిల్ల.



పేద విద్యార్థిని చదువు కోసం అవసరమైన ఫీజు చెల్లించేందుకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన దుంపెట నాగరాజు ,రమ దంపతుల కుమార్తె దక్షిత మధ్యప్రదేశ్ లోని కత్ని లో గల ఆల్ ఇండియా సైనిక్ పాఠశాల లో 7 వ తరగతి చదువుతుంది. 7 వ తరగతి కోసం 2 లక్షల 50 వేలకు పైగా ఫీజు చెల్లించాల్సి ఉండగా, తమది పేద కుటుంబం అని, తమ కుమార్తె చదువుకు ఆర్థిక సహాయం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను విద్యార్థిని తల్లిదండ్రులు వేడుకున్నారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ విద్యార్థిని దక్షిత చదువు నిమిత్తం 1 లక్ష రూపాయల చెక్కును సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఛాంబర్ లో విద్యార్థిని తండ్రి నాగరాజు కు అందజేశారు. ఉన్నత చదువులు చదివేందుకు దక్షిత కు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు దక్షిత తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నాణ్యమైన వైద్య సేవలు అందించండి

(మొదటి పేజి తరువాయి)

రిజిస్టర్ పరిశీలించి రోగుల వివరాలు, అందుతున్న సేవలను తెలుసుకున్నారు. చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఎన్ సీడీ రిపోర్టు, ఆబా,ఆరోగ్య మేళా కింద జరిగిన పరీక్షల వివరాలను తెలుసుకున్నారు. ఐపీ వార్డుకు వెళ్లి రోగుల పరిస్థితి ఆరా తీశారు. ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్ కు వెళ్ళి సౌకర్యాలు పరిశీలించారు. గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వారికి పరీక్షలు, మందులు సకాలంలో అందించాలని పేర్కొన్నారు. వారి వెంట జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి వెంకట రమణ, అధికారులు సనా, నాజియా తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనలో జిల్లా పోలీసుల పనితీరుకు ప్రశంసలు, నగదు రివార్డులు

సూర్య జగిత్యాల



గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనలో జిల్లా పోలీస్ లు చేపట్టిన చర్యలు, గంజాయి రవాణాదారులపై నిర్వహించిన ఆకస్మిక దాడులు, వారి అరెస్టులు మాదకద్రవ్యాల స్వాధీనం లో కఠిన చర్యలు తీసుకున్న జిల్లా పోలీసుల పనితీరును తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డీజీపీ సందీప్ శాండిల్య ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డు ప్రకటించన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆయా పోలీస్ స్టేషన్ అధికారులకు, సిబ్బందికి అట్టి నగదు రివార్డును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ గంజాయి నిర్మూలనలో కీలక పాత్ర పోషించి వాటి రవాణాను, నిల్వ, వినియోగంపై నిరంతరంగా నిఘా పెట్టి, కఠిన చర్యలు తీసుకున్న అధికారులకు, సిబ్బందినీ ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ఇంకా కఠినంగా వ్యవహరిస్తూ రానున్న రోజుల్లో గంజాయిని పూర్తి పూర్తిస్థాయిలో నిర్మూలిస్తూ గాంజా రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్క పోలీస్ అధికారి సిబ్బంది కృషి కృషి చేయాలని కోరారు.

# వృద్ధుని అదృశ్యం

సూర్య బీర్పూర్



బీర్పూర్ మండలం మంగేల గ్రామానికి చెందిన రామడుగు కొండయ్య (64) ఈ నెల 29 ఉదయం 10 గంటల సమయంలో ఎవరికి చెప్పకుండా ఇంట్లో నుండి వెళ్లిపోయి ఇంటికి తిరిగి రాలేదని అదే రోజు మధ్యాహ్నం 12 గంటల సమయంలో గోండుగూడెం బస్ స్టాప్ వద్ద జన్నారం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ఎక్కినట్లు సీసీ కెమెరాలలో రికార్డు అయినదని ఎస్ ఐ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. తన భర్త ఆచూకీ కనుగొనాలని వృద్ధుని భార్య రామడుగు సుశీల ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఏదైనా ఆచూకీ తెలిసినచో ఎస్ఐ ఆఫ్ పోలీస్ బీర్పూర్ కు సమాచారం అందించగలరు లేదా సెల్ నంబర్ 87126 56828 కు సంప్రదించాలన్నారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
గురువారం 31 జూలై 2025 

### సామాజిక మాధ్యమాల్లో

# అసత్య ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- ఉద్యోగులను, అధికారులను జిల్లా కలెక్టర్ వేధించలేదు**
**- జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన జేపీసీ నాయకులు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**




సామాజిక మాధ్యమాలలో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులపై జరుగుతున్న అసత్య ప్రచారాల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉద్యోగుల జేఏసి, వివిధ సంఘాల ప్రతినిధులు కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాపై సామాజిక మాధ్యమంలో జరుగుతున్న అసత్య ప్రచారాలపై సిరిసిల్ల జిల్లా ఉద్యోగుల జేఏసీ, టీ.ఎన్.జి.ఓ, టి.జి.ఓ, రెవెన్యూ సంఘాల నాయకులు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించి ఖండించారు. కలెక్టర్‌పై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల ఉద్యోగుల జేఏసీ చైర్మన్ ప్రవీణ్ మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌పై ఫేస్‌బుక్, యూట్యూబ్ చానెల్స్‌లో అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని అన్నారు. 13 నెలలుగా జిల్లా కలెక్టర్ సిరిసిల్లలో పని చేస్తున్నారని, ఇప్పటి వరకు ఏ ఉద్యోగులను కలెక్టర్ ఇబ్బందులకు గురి చేయలేదని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో కలెక్టర్ అనే గౌరవం లేకుండా కలెక్టర్ ఇష్టారాజ్యం, ఉపాధ్యాయుల వేధింపులు పేరిట ఇష్టం వచ్చినట్టు తప్పుడు కథనాలు ప్రచారం చేయడం దారుణమని అన్నారు. అధికారులను, ఉద్యోగులను జిల్లా కలెక్టర్ ఎక్కడా, ఎప్పుడు వేదించలేదని అన్నారు. అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్కు వినతి పత్రం సమర్పించిన వారిలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేశ్వర్లు, వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాధాబాయి, జిల్లా అధికారుల అసోసి యేషన్ (డోర్స్) సంఘం అధ్యక్షులు రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బూరుగుపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ మృతి

**- శోక సంద్రంలో గ్రామ ప్రజలు**

**సూర్య బోయినపల్లి**





మండలంలోని బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ రాజకీయ యోధుడు అతికం లచ్చయ్య కన్ను మూశారు. ఆయన మృతి వార్త విన్న పలువురు సన్నిహితులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో 1982లో రాజకీయాల్లోకి వచ్చిన అతికం లచ్చయ్య తెలుగు దేశంలో ఎన్నో పదవులు అలంకరించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యదర్శిగా పనిచేశారు. సిరిసిల్ల ఎమ్మెల్యే చెన్నమనేని రాజేశ్వరావు ప్రధాన అనుచరుడిగా గుర్తింపు తెచ్చుకుని బోయిన్‌పల్లి మండలంలోని పలు గ్రామాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు సేవ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. పలు గ్రామాలలో సేవ్స్ ఆధ్వర్యంలో ఫిల్టర్ వాటర్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు చాలా మేలు చేశారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా కొన్ని ఏళ్లు పార్టీకి సేవ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి రాష్ట్ర హోం మంత్రి తూల్ల దేవేందర్ గౌడ్, ఇతర మంత్రులు కడియం శ్రీహరి, ఎర్రబెల్లి దయాకర్ రావు, సుద్దాల దేవయ్యలకు అత్యంత సన్నిహితంగా మెలిగారు. తెలుగు దేశం పార్టీ కోసం ఎంతోగాను నిబద్ధతతో పనిచేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నారు. బూరుగుపల్లి గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కోరెం, బూరుగుపల్లి ఎంపీటీసీ ఎన్నికల్లో వరుస ఓటములు ఎదురైనా మొక్కవోని దీక్ష దక్షతతోని వృద్దాప్యంలో సర్పంచ్‌గా ఘన విజయం సాధించి ఎంతో మంది రాజకీయ నాయకులకు, ప్రజలకు స్ఫూర్తి దాయకంగా నిలిచి బూరుగుపల్లి గ్రామాన్ని కరోనా కాలం లో కూడా అభివృద్ధి బాటలో పట్టించారు. అనుక్షణం బూరుగుపల్లి గ్రామ అభివృద్ధికి ఎంతోగాను కృషి చేశారు. నాటి బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో సర్పంచ్‌గా గెలిచిన తర్వాత బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అమిత్ రావు సూచనలతో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరి గ్రామ అభివృద్ధికి ఎన్నో నిధులు తెచ్చి కృషి చేశారు. గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను పలువురు గుర్తు చేసుకుంటున్నారు. ఆయన మరణ వార్త విని ఆయన సన్నిహితులు ఆవేదన వ్యక్తం చేశారు. బూరుగు పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ అతికం లచ్చయ్య గౌడ్ లేదు అన్న వార్త విన్న గ్రామ ప్రజలు శోక సంద్రంలోలో మునిగిపోయారు.

# హరిహర వీరమల్లు సినిమా ఉచిత ప్రదర్శన

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని బీజేపీ ఆధ్వర్యంలో హరిహర వీరమల్లు సినిమా ఉచిత ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని చక్కగా వివరించి హిందూ ఐక్యత గురించి తెలియజేసే సినిమా హరిహర వీరమల్లు కాబట్టి బిజెపి కార్యదర్శి బచ్చు వంశీ సహకారంతో ఈ సినిమా నాలుగు షోలు ఫ్రీగా ప్రదర్శించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఉచిత టికెట్లను ప్రజలకు అందించి కేక్ కట్ చేసి సినిమా ప్రదర్శించారు. దీనికి ముఖ్య అతిధిగా బీజేపీ సీనియర్ నేత ప్రతాప రామకృష్ణ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సనతన ధర్మాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్క తల్లిదండ్రులు పిల్లలకు కట్టుబొట్టు నేర్పించాలని, హిందువుల ఐక్యతకు అందరూ ముందడుగు వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమ స్పాన్సర్ బచ్చు వంశీ మాట్లాడుతూ ఈ సినిమా చూసిన వెంటనే ఇది ప్రతి ఒక్క హిందువుకు చూపించాలని తపనతో నా వంతుగా ఈ సినిమా థియేటర్లలో నాలుగు షోలు ఫ్రీగా చూపించడానికి కృషి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా టాకీస్ యాజమాన్యానికి, బిజెపి పట్టణ కార్యవర్గానికి సీనియర్ నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు, నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## రాజన్నను దర్శించుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్

**సూర్య, వేములవాడ**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేసి స్వామి వార్ల దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులు స్వస్తి వచన పూర్వకంగా ఎమ్మెల్యేను ఆహ్వానించారు. అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ వారికి శేష వస్త్రం కప్పి, స్వామివారి ప్రసాదాన్ని అందించారు. దర్శనానికి విచ్చేసిన ఎమ్మెల్యేని ఆలయ ఈఓ రాధాబాయి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయంలో పవిత్రమైన కోడె మ్రొక్కును ఎమ్మెల్యే సమర్పించారు. వీరి వెంట ఆలయ ఇన్స్పెక్టర్ నూగూరి నరేందర్, ప్రోటోకాల్ విభాగం సీనియర్ అసిస్టెంట్ మహేష్, జూనియర్ అసిస్టెంట్ సింహాచారి, ఇతర ఆలయ సిబ్బంది ఉన్నారు.

## మాజీ సర్పంచ్ భౌతిక కాయనికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య బోయినిపల్లి**




మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ అతికం లచ్చయ్య అనారోగ్యంతో మృతి చేందగా వారి భౌతిక కాయ నికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి, దహన సంస్కా రల కోసం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. అనంతరం జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి ప్రభుత్వం తరుపున బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ వాహనం తనిఖీ...

**- జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన 108 అంబులెన్స్ వాహనాన్ని బుధవారం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ సూపర్వైజర్ అరుణ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అత్యవసర సమయంలో వినియోగించే పరికరాల పనితీరును, సంబంధించిన రికార్డులను పరిశీలించి సిబ్బందికి వారు పలు సూచనలు, సలహాలు చేశారు. రోడ్డు యాక్సిడెంట్లు, గర్భిణులు, పాము కాటు వంటి ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లోనూ 108 అంబులె న్సును మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈవీఎంటి సత్తయ్య, పైలట్ వై స్వామి తదితరులు ఉన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని ముదిరాజ్ కాలనీకి చెందిన పట్టణ కారు అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బోడిగే (ఉంగురాల) శేఖర్ (60) బుధవారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మృతుడు శేఖర్ భార్యతో కలసి వేములవాడలోనే ఉంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

గురువారం 31 జూలై 2025 4


# భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు

## - 2000 రూపాయల జరిమాన - కీలక తీర్పునిచ్చిన ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ & సెషన్స్ జడ్జి ఎస్. నారాయణ

**సూర్య జగిత్యాల**

మద్యం మత్తులో తన భార్యను హత్య చేసిన చంద్రయ్య అనే వ్యక్తికి నేరం రుజువు కావడంతో యావజ్జీవ శిక్షతో పాటు రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి సుగాలి నారాయణ తీర్పునిచ్చారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని యెకిన్ పూర్ కి చెందిన ఎర్ర చంద్రయ్య అతని భార్య గంగ రాజు కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తుండేవారు. మద్యానికి బానిసైన చంద్రయ్య రోజు మద్యం సేవించి భార్య గంగరాజు, అతని కొడుకును వేధిస్తూ ఉండేవాడు. 2022 అక్టోబర్ 29 న ఇంట్లో ఎవరు లేని సమయంలో చంద్రయ్య మద్యం మత్తులో ఇంటి వద్ద ఉన్న గంగరాజు తో ఘర్షణ పడి ఆమెని చంపి వేసి ఆమె ఒంటిపై ఉన్న బంగారాన్ని తీసుకొని ఆమెను ఒక మూటలో కట్టి యెకిన్ పూర్ గ్రామ శివారు లో గల ఎస్సారెస్పీ కెనాల్‌లో పడి వేయడం జరిగింది. మృతురాలు కొడుకు సుధీర్ ఫిర్యాదు మేరకు కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు హత్య చేసిన నిందితుడుడైన చంద్రయ్యను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. సాక్ష్యులను విచారించిన న్యాయమూర్తి నిందితుడు అయిన ఎర్ర చంద్రయ్యపై నేరం రుజువు కావడంతో అతనికి జీవిత ఖైదుతో పాటు, రూ.2000 రూపాయల జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని పోలిసులు,ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్‌లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అడిషనల్ పీ.పీ మల్లేశం, ఇన్వెస్టిగేషన్ ఇన్స్పెక్టర్‌లు రాజ శేఖర్ రాజు,ప్రవీణ్ కుమార్,CMS ఎస్.ఐ శ్రీకాంత్,కోర్ట్ కానిస్టేబుల్ గణేష్, CMS కానిస్టేబుల్స్ రాజు, కిరణ్‌లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.



# రాయితీపై వ్యవసాయ పనిముట్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**సూర్య ఇబ్రహీంపట్నం**

కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ యాంత్రికరణ పథకం కింద రైతులకి రాయితీపైన వ్యవసాయ పనిముట్లను అందజేయనున్నారు. ఈ పథకానికి సన్నకారు, చిన్న, మహిళా రైతులు అర్హులు. సన్న, చిన్న కారు రైతులకి 40% సబ్సిడీ, ఎస్సీ ఎస్టీ రైతులకు 50% సబ్సిడీపైన ఈ వ్యవసాయ పనిముట్లను అందించనున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో అధిక ధరలో సైతం యంత్రాలు కొనుగోలు చేసి రైతులు ఈ పథకంలో దరఖాస్తు చేసుకున్నట్లయితే 50% రాయితీ పైన యంత్రాలు పొందవచ్చు.కావలసిన రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో గాని వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద రైతు వేదికల్లో గాని దరఖాస్తు చేసుకోవాలి.

- కావాల్సిన పత్రాలు: పట్టాదార్ పాస్ బుక్ నకలు,ఆధార్ కార్డు నకలు, అప్లికేషన్ ఫారం
- ఆర్సి ట్రాక్టర్‌తో నడుపు యంత్రాలకి రాయితీ అందుబాటులో ఉన్న యంత్రాల వివరాలు: ట్రాక్టర్ ద్వారా నడిచే యంత్రాలు: 11, పవర్ వీడర్:1, బ్యాటరీ స్ప్రేయర్:154, పవర్ స్ప్రేయర్:25, సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్:2, బ్రష్ కట్టర్:2, రొటావేటర్:09, పవర్ టిల్లర్:01, స్ట్రా బేలర్స్:02

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేయాలి

**సూర్య,రాయికల్**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాలని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. మండలంలోని మూటపల్లి గ్రామంలో వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఎంపిటిసి పరిధి గల మూటపల్లి, కొత్తపేట, శివాజీ నగర్ గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే అవకాశం ఉన్నందున గ్రామాల్లో బిఆర్ఎస్ కార్యకర్తలు అందరూ కూడా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా గ్రామాల్లో ప్రజలు చాలా సమస్యలతో ఇబ్బందులు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తుందనీ, గ్రామాలలో కరెంటు కష్టాలు,నీటి కష్టాలు మొదలయ్యాయనీ,అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు దొంగ గ్యారెంటీలు, 420 హామీలతో యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని అన్నారు. గత ప్రభుత్వం కేసీఆర్ హయాంలో పల్లెలన్నీ సస్యశ్యామలంగా ఉండేవనీ,రైతులు ప్రజలందరూ కూడా సంతోషంగా ఉండేవారనీ,కాబట్టి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టి గ్రామాల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు ఇమ్మనేని ప్రశాంత రావు,తాజా మాజీ ఎంపీటీసీ మందుల శ్రీనివాస్,మూటపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అలుపట్ల లక్ష్మణ్,కొత్తపేట గ్రామ శాఖ అధ్యక్షులు మాద గంగారెడ్డి,శివాజీ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రం నరసయ్య, నాయకులు వేణు,చిన్న,చింతలపల్లి శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, మల్లన్న, రఘు, రాజం, సురేందర్, రాజు, శంకర్, నరసయ్య, మోక్షిద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నైపుణ్యాల అభివృద్ధి సాధించిన వారికే ఉద్యోగ అవకాశాలు

## - ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




నైపుణ్యాల అభివృద్ధి సాధించిన వారికే ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ అన్నారు. బుధవారం ప్రభుత్వం మహిళ డిగ్రీ కళాశాల అటానమస్ లో టిఎస్కెసి తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ నైపుణ్య, విజ్ఞానాభివృద్ధి సంస్థపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తప్పకుండా టాస్క్ లో రిజిస్టర్ చేసుకొని తమని తాము నవీకరించుకోవాలని తెలిపారు. రీజినల్ మేనేజర్ గంగా ప్రసాద్ టాస్క్ యొక్క పనితీరు, టాస్క్ అందించు ప్రోగ్రాముల వివరాలు తెలిపారు. ఒకే వేదికపై పలు కంపెనీల ఖాళీలు,వాటికి కావలిసిన అర్హత, అప్లికేషన్ కూడా టాస్క్ ద్వారా సులభతరం అని వివరించారు. టాస్క్ ట్రైనింగ్, ఇంటర్న్షిప్ సర్టిఫికెట్ ద్వారా విద్యార్థుల ప్రొఫైల్‌కు బలం కలుగుతుంది అని కోఆర్డినేటర్ జి.నీరజ తెలిపారు.మెంటార్ జి.తిరుపతి, డా.ప్రమోద్ కుమార్, జి.చంద్రయ్య, రహీమ్,వరప్రసాద్, వాసవి, రామచంద్రం, శ్రీలత, సంగీత రాణి, సుజాత,మల్లికార్జున జమున, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం

**సూర్య జగిత్యాల అర్బన్**



అందరి జీవితాల్లో అత్యంత విలువైన బంధాల్లో ముఖ్యమైనది స్నేహ బంధం అని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. బుధవారం టాస్కా జిల్లా కార్యాలయంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్నేహితులు ఒకరినొకరు పట్టు శాలువాలతో, కానుకలతో సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి 30 జులై 2011ను అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం గా ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,సింగం గంగాధర్,కొక్కు నారాయణ,దేవేందర్ రావు, పబ్బా శివానందం, రాజ్ మోహన్,వొజ్జల బుచ్చిరెడ్డి, బి.రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- డి.ఆర్.డి. ఓ రఘువరన్**

**సూర్య,రాయికల్**



ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ డి.ఆర్.డి.ఓ రఘువరన్ అన్నారు.రాయికల్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ పథకాల అమలు తీరును ఆయన పర్యవేక్షించారు.మండలం లోని అయోధ్య గ్రామ పంచాయతీలో నూతనంగా ప్రవేశ పెట్టిన చరవాణి పద్ధతిలో ముఖ నిరూపణ వ్యవస్థ ద్వారా చేయూత పెన్షన్లను డి.ఆర్.డి.ఓ పంపిణీ చేసారు. అలాగే వన మహోత్సవంలో భాగంగా అల్లి పూర్ గ్రామంలో రహదారికి ఇరువైపులా అధికారులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం ప్రభుత్వం అందించిన రుణం ద్వారా ఏర్పాటు చేసుకున్న గానుగ నూనె మిల్లును ఆయన సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, ఏపీవో దివ్య,ఏపీఓ రాజేష్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్, ఉపాధి హామీ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నూతన బ్రేకర్లు ప్రారంభం


**సూర్య మేడిపల్లి/ భీమారం**



రైతులకు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు 11 కెవి నూతన బ్రేకర్లు ప్రారంభించినట్లు జగిత్యాల జిల్లా ఎస్ ఈ బొంకూరి సుదర్శన్ తెలిపారు. బుధవారం రోజు మండలంలోని మన్నెగూడెం సెక్షన్ పరిధిలో వెంకటరావుపేట్, ఓడ్యాడు సబ్ స్టేషన్లలో 15 లక్షల విలువైన రెండు నూతన అదనపు 11 కెవి బ్రేకర్లను ఎస్ ఈ సుదర్శన్ ప్రారంభించారు. నిరంతరం విద్యుత్ సరఫరా, అభివృద్ధి పనులలో భాగంగా గత కొంతకాలంగా ఒకే బ్రేకర్‌పై రెండు లెవెన్ కె.వి ఫీడర్లు ఉండటం వలన విద్యుత్తు అంతరాయం ఎక్కువగా ఉండేది అన్నారు. ప్రస్తుతం అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్తు సరఫరా జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఈలు గంగారం, మధుసూదన్, గోపికృష్ణ, ఏడిలు రఘుపతి, రాజు, ఏఈలు అశోక్, సబ్ ఇంజనీర్ ఎక్కాల దేవి హరిప్రసాద్, గుత్తేదార్ మనోజ్, మన్నెగూడెం విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన అల్లీపూర్ విద్యార్థిని

**సూర్య, రాయికల్**



ఇటీవల మెట్‌పల్లిలో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అల్లీపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న టి.అనూష షాట్ పుట్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి,ఆగస్టు 3,4 తేదీలలో హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్,పి.డి.కృష్ణ ప్రసాద్ తెలిపారు.ఎంపికైన విద్యార్థినిని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

గురువారం 31 జూలై 2025 

### వాహనాల డ్రైవర్లు ఏ చిన్న తప్పు చేసినా

# ఆ విద్యా సంస్థల యజమానులదే బాధ్యత

- ప్రతి బస్సులో సీసీటీవీ కెమెరాలను అమర్చాలి
- డ్రైవర్లు కచ్చితంగా రహదారి భద్రతా నియమాలు పాటించండి
- పెద్దపల్లి డీసీపీ పి. కరుణాకర్

**సూర్య-గోదావరిఖని**

విద్యాసంస్థల వాహనాలు నడిపే డ్రైవర్లు ఏ చిన్న తప్పు చేసినా ఆ విద్యా సంస్థల యజమానులు బాధ్యత వహించాల్సి వస్తుందని పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్ అన్నారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని ఓ ప్రైవేటు బాంకెట్ హాల్‌లో గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని స్కూల్‌లు, కళాశాలల యజమానులు, బస్ డ్రైవర్లకు రహదారి నియమాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీసీపీ కరుణాకర్ పాల్గొని పలు సూచనలు చేశారు. విద్యా సంస్థల యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని, పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు, దించేటప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను నిలుపుదల చేయాలని చెప్పారు. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయవద్దని, ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసినట్లు తమ దృష్టికి వస్తే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. బస్‌లలో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సిలిండర్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని, సీట్లకు సరిపడా విద్యా



ర్థులను మాత్రమే తీసుకెళ్లాలని చెప్పారు. పిల్లల భద్రత కోసం విద్యాసంస్థల వాహనాలు నడిపే డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను పాటించాలని, బస్సును క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలని చెప్పారు. సిగ్నల్స్ వద్ద, మూల మలుపుల వద్ద, ప్రధాన కూడళ్ల వద్ద వేగాన్ని నియంత్రించాలని, బస్సు పూర్తిగా ఆగిన తరువాత పిల్లలను ఎక్కించడం, దించడం కోసం ఒక వ్యక్తిని విద్యార్థులకు సహాయం గా ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. డ్రైవింగ్ చేసేటప్పుడు ఎటువంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా ఉండాలని, సమయ పాలన పాటిస్తూ సమయానికి బస్సును నడపడానికి ప్రయత్నించాలని డ్రైవర్లకు సూచించారు. ప్రతి బస్సులో సిసిటీవీ కెమెరా అమర్చాలని, విద్యార్థుల పట్ల ఓపిక, సహనంగా ఉంటూ మంచి ప్రవర్తన తో ఉండాలని, పిల్లలకు ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే యాజమాన్యం, తల్లి తండ్రుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నించాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాలకు కారకులైన డ్రైవర్లపై కఠినమైన కేసును నమోదు చేయడం జరుగుతుందని, అప్రమత్తంగా వాహనాలు నడిపించాలని డీసీపీ కరుణాకర్ సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్.ప్రసాదరావు, మంథని సీఐ రాజు, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధు, గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐలు రమేష్, భూమేష్ అనూష, ఎన్టీపీసీ ఎస్సై ఉదయ్ కిరణ్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, అంతర్గాం ఎస్సై వెంకటేష్, కమాన్ పూర్ ఎస్సై ప్రసాద్, రామగిరి ఎస్సై శ్రీనివాస్, మంథని ఎస్ఐ రమేష్ ముత్తారం ఎస్సై నరేష్‌తో పాటు ఆయా విద్యాసంస్థల ప్రిన్సిపల్స్, ప్రతినిధులు, డ్రైవర్‌లు పాల్గొన్నారు.

# కన్యకా పరమేశ్వరి మాతకు ప్రత్యేక పూజలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి కన్యక పరమేశ్వరి మాతాకు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో లక్ష పసుపు కొమ్ములు, గాజులు, పాలు, పండ్లు, పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు చేశారు. పంచామృతలతో వాసవి కన్యకా పరమేశ్వరి మాతాకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా అర్చకులు నిట్టూరి అంబ్రిష్ శర్మ మాట్లాడుతూ శ్రావణమాసం బుధవారం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి



కన్యకా పరమేశ్వరి ఆలయంలో లక్ష పసుపు కొమ్ములు గాజులతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారని, పంచామృతలతో రుద్రాభిషేకాలు నిర్వహించామని శ్రావణమాసంలో పసుపు కొమ్ములతో అమ్మవారికి అభిషేకం చేస్తారో ఆ ముత్తయిదులు దీర్ఘసుమంగళీగా ఆయు ఆరోగ్య ఐశ్వర్యాలతో అమ్మవారి ఆశీస్సులతో ఉంటారన్నారు. ప్రతి ఉత్సవాన్ని ఆర్య వైశ్యులు కలిసికట్టుగా ఉండి ఉత్సవాలు నిర్వహిస్తున్నందుకు వారికి వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు యాంసాని రాఘవులు, ప్రధాన కార్యదర్శి కొల్లేటి అశోక్, నాయకులు ఇమ్మడి శ్రీనివాస్, నార్ల రాజన్న, గుల్బం భూమయ్య, రాజేంద్రప్రసాద్, ప్రవీణ్, నాగభూషణం, నగేష్, సతీష్ మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఆర్యవైశ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పోతన కాలనీలోని పతాంజలి యోగ మందిర్ ఆధునీకరణ

- పునః ప్రారంభించిన ఏరియా సేవా అధ్యక్షులు వనజా వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ2 ఏరియా పోతన కాలనీలో ఉన్న పతాంజలి యోగ మందిర్ ఆధునీకరణ చేసి పునః ప్రారంభ కార్యక్రమానికి ఏరియా సేవా అధ్యక్షురాలు వనజ వెంకటయ్య, ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఉద్యోగుల, వారి కుటుంబ సభ్యుల శారీరక, మానసిక ఆరోగ్య అభివృద్ధికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుంది. ఆధునీకరించిన యోగ మందిర్ స్థానిక ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకునేందుకు మార్గాన్ని చూపుతుందని బి వెంకటయ్య అన్నారు. మహి ళలు, పెద్దలు, పిల్లలు అందరూ యోగ సాధనలో భాగస్వాములై హాయిగా జీవించేందుకు ఈ మందిరాన్ని ఉపయోగించుకోవాలని ఏరియా సేవా అధ్యక్షురాలు వనజ వెంకటయ్య అన్నారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ శ్యామ్సన్, డిజిఎం సివిల్ ధనుంజయ, డివైఎస్ఇ వినయ్ సాగర్, ఇఇ సివిల్ ప్రతాప గిరి రాజు, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్ పోతన కాలనీ మహిళలు, సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఖిల్లాలో 203.21 ఎకరాల భూసేకరణకు ఆగస్టు-1న గ్రామసభ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి ఖిల్లా ప్రాంతంలోని మేడిపల్లి శివారులో 203.21 ఎకరాల భూమి తీసుకోవడానికి ఆగస్టు 1వ తేదీన గ్రామసభ నిర్వహిస్తున్నట్లు భూసేకరణ అధికారి, మంథని ఆర్డిఓ కాస బోయిన సురేష్ ప్రకటన విడుదల చేశారు. మేడిపల్లి శివారులో ప్రైవేటు ప్రభుత్వ భూమి ని తీసుకోవడానికి ప్రజా ప్రయోజన నిమిత్తం గతంలో ప్రాథమిక నోటిఫికేషన్ జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ విషయంపై భూసేకరణకు రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

## ప్రజల వద్దకు కాంగ్రెస్ పార్టీ...

- పాదయాత్ర, శ్రమ దానం కార్యక్రమంని విజయవంతం చేయాలి
- పిలుపునిచ్చిన ఇరికి మహేష్

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



ఈ నెల 31 నుంచి ఆగస్టు 06 వరకు ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ పాదయాత్ర ముఖ్య సమన్వయ కర్తగా నియామక అయినా రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఇట్టి కార్య క్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లాలో రోజుకో నియోజకవర్గ చొప్పున కోనసాగనున పాద యాత్ర క్షేత్ర స్థాయిలో పార్టీ నాయకత్వం బలోపేతం చేసే దిశగా ప్రణాళిక సుమారు 10కీ.మి పాద యాత్ర అదే రోజు రాత్రి పల్లెనిద్ర మరునడం ఉదయం పార్టీ నేతలు, కార్యకర్తలతో కలసి శ్రమదానం నిర్వహించడం జరుగుతుందని. ప్రతి నియోజకవర్గంనుండి 1000 మంది కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నాలీ. ప్రజలకు సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అందించాలని ప్రతి నియోజకవర్గంలో కార్య కర్తలు ప్రజా ప్రతినిధులు జిల్లా నాయకులు ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా పిలుపు నివాడం జరిగింది.

## బీసీ హక్కుల కోసం తెలంగాణ తరహ ఉద్యమ చేద్దాం

- ఇరికి మహేష్

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కోసం కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రి, పిసిసి చీఫ్, ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, లోక్ సభ ప్రతి పక్ష నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటానికి సిద్ధం అవుతున్న సందర్భం. ఆగస్టు 05 తేదీన లోక్ సభ, రాజ్యసభ వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. 06 ఆగస్టు జంతర్ మంతర్ వద్ద దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల బీసీ నాయకులతో కలిసి భారీ ధర్నా. 07 ఆగస్టున రాష్ట్రపతిని కలిసి బీసీ బిల్లు ఆమోదం కోసం కొలనున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి వర్గం సభ్యులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు అందరూతో పాటు మన బీసీ జాతి ముద్దు బిడ్డ వెనుకబడిన వర్గాల ఆశ కిరణం రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఇట్టి కార్య క్రమంలో భాగస్వామ్యం కానున్న నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా నాయకులు అత్యధిక సంఖ్యలో ఢిల్లీకీ తరలి రావాలని ఈ సందర్భంగా తెలియజేయాడం జరిగింది.

## రాజన్న నిత్యాన్నదాన సత్రంకు లక్ష విరాళం

**సూర్య, వేములవాడ**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన నిత్యాన్నదానం ట్రస్ట్ కు హన్మకొండ వాస్తవ్యులైన పావని - ప్రతాప్ లక్ష ఒక రూపాయల విరాళంను ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి జి. శ్రవణ్ కుమార్, డొనేషన్ కౌంటర్ క్లర్క్ రుద్ర సమీరలకు అందజేశారు. అన్నదానానికి విరాళం అందజేసిన దాతలకు కార్యనిర్వహణాధికారి ధన్యవాదాలు తెలియజేశారు.

# జర్నలిస్టులకు అండగా ఉంటాం

## - ఐఎంఏ అధ్యక్షుడు హేమంత్ గూడూరి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జర్నలిస్టులకు వైద్యపరంగా అండగా ఉంటామని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా. హేమంత్ గూడూరి అన్నారు. ఇటీవల ఎన్నికైన టియుడబ్ల్యూజే ఐజేయు నూతన కార్యవర్గాన్ని బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఐఎంఎ భవన్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల కుటుంబాలకు చికిత్స అందించడం కోసం కన్సల్టేషన్ ఫీజు లేకుండా వైద్య పరీక్షలు చేయడమే కాకుండా ల్యాబ్, మెడికల్, ఇతర టెస్ట్ లలో రాయితీ ఇవ్వడం కోసం ఐ ఎం ఏ కార్యవర్గంతో చర్చిస్తామన్నారు. అదేవిధంగా ఐఎంఏ ఆధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా హెచ్పివి వ్యాక్సిన్ పై ప్రతి నెల ఐ ఎం ఏ భవన్ లో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడంతో పాటు రాయితీపై ఈ వ్యాక్సిన్ ను ఇస్తున్నామన్నారు. ఈ వ్యాక్సిన్ హెచ్పివి వైరస్ వల్ల వచ్చే క్యాన్సర్లను రాకుండా ముందు జాగ్రత్తగా తీసుకొని క్యాన్సర్ ను నివారించవచ్చన్నారు. అంతేకాకుండా రక్తదాన శిబిరాలు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, ఐ ఎం ఏ కార్యవర్గ సభ్యులు టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్, కోరేపు రాజ్ కుమార్, చింత నరేష్, కార్యవర్గ సభ్యులు మనోజ్, సంబు రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు




## జిల్లా సీనియర్ యోగాసన ఎంపికలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 1వ తేదీ శుక్రవారం రోజున సిరిసిల్ల వెంకంపేటలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో సీనియర్ విభాగానికి యోగాసన ఎంపికలు నిర్వహించబడుతున్నట్లు జిల్లా అధ్యక్షులు ఎలిగేటి కృష్ణ,శ్రీనివాస్,రామకృష్ణ, నాగుల కనకయ్య,వేణు,బొజ్జ చంద్రశేఖర్,శ్రీనివాస్ ముష%శీ% రాజయ్య,కళ్లేపెల్లి భాస్కర్,గుడ్ల రవి, కరుణాల భద్రాచలం లు తెలిపారు.ఈ ఎంపికలు 18 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల పురుషులు,మహిళలను ట్రెడిషనల్ యోగాసన, ఫార్వర్డ్ బెండింగ్,బ్యాక్ బెండింగ్,ట్విస్టింగ్,లెగ్ బ్యాలెన్స్,హ్యాండ్ బ్యాలెన్స్,ఆర్టిస్టిక్ యోగాసన, రిథమిక్ యోగాసన కేటగిరీలలో ఎంపిక చేయబడతారు.ఈ పోటీల్లో మెరుగైన ప్రతిభ కనబరిచిన వారు ఆగస్టు 7,8 తేదీలలో అదిలాబాద్ జిల్లాలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి యోగాసన ఛాంపియన్‌షిప్‌కు ఎంపికవు తారు.ఈ ఎంపికలో పాల్గొనేవారు ఉదయం 8 గంటలకు స్టడీ సర్టిఫికేషన్,ఆధార్ కార్డు తీసుకుని హాజరు కాగలరని జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ వారు తెలిపారు.

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా సైబర్ సెల్ వారి ఆధ్వర్యంలో వేములవాడ రూరల్ మండలం లోని హన్మాజిపేట ప్రభుత్వ పాఠశాల లో సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ముఖ్యం గా ఓ టీ పి ఫ్రాడ్, ఏ పి కే ఫైల్ ఫ్రాడ్ అదేవిదంగా సైబర్ దాడుల నుండి తల్లిదండ్రులు తమను తాము ఎలా రక్షించుకోవాలి,సైబర్ మోసగాళ్ల నుండి విద్యార్థులు ఎలా సురక్షితంగా ఉండగలరు,సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను సరిగ్గా నిర్వహించడం, సురక్షితంగా ఉపయోగించడం, విద్యార్థులు, సాధారణ ప్రజలపై సైబర్ నేరాల ప్రభావం,షాపింగ్ అప్లికేషన్‌లను ఉపయోగిస్తున్నప్పుడు ప్రమాదాలు మరియు జాగ్రత్తలు, ఎపికే ఫైల్‌లను డౌన్‌లోడ్ చేయడం, ఇన్‌స్టాల్ చేయడం వల్ల కలిగే ప్రమాదాలు,సైబర్ మోసానికి గురి అయితె డయల్ 1930 కి వెంటనే నేరం గురించి తెలియజేసి ఫిర్యాదు నమోదు చేయటం వంటి విషయాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైబర్ సెల్ నుండి రాజు, శ్రీకాంత్, వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ సైబర్ వారియర్ రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.







## నిరుపేద కుటుంబానికి చేయూత

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణంలోని భూపతినగర్ కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఇంజమూరి సలోచన-కీ.శే.రాములు కుమార్తె అపర్ణ వివాహం సందర్భంగా 36వ వార్డు మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు అపర్ణ వివాహానికి 25 కిలోల బియ్యాన్ని అందించి,నూతన వధువును ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వధువు బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్,కొక్కుల నర్సయ్య, అడిగోప్పుల దేవదాస్,వధువు బంధువులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్ లో బుధవారం ప్రతాప రాజు - అశ్విని దంపతుల కుమార్తె నిశ్విత - సంజయ్ ల వివాహం జరగగా నూతన వధూవరులను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు, మాజీ సర్పంచ్ ప్రతాప్ శ్రీనివాస్, ఆంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, మాజీ ప్రజా ప్రతినిధులు తోట రాజేంద్ర ప్రసాద్, రమాదేవి, ముత్యం రాజు, కుమారస్వామి, సదానందం, తిరుమల్ రెడ్డి, వద్లూరి విజయ్ కుమార్, సుగుణాకర్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు హాజరై ఆశీర్వదించారు. కాగా మంగళవారం రాత్రి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నూతన వధువును ఆశీర్వదించారు.

## బీసీ రిజర్వేషన్ల అమలుపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలి

**సూర్య ఎండపల్లి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు కామారెడ్డి సభలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ మాట ప్రకారంగా బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు, ఉమ్మడి వెల్గటూర్ మండల మాజీ అధ్యక్షుడు అల్లె వెంకటేష్ యాదవ్, డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం బీసీలను మభ్యపెడుతూ, కాలయాపన చేస్తుందని అలాగే పాత రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక ఎన్నికలు నిర్వహించే యోచ న,లో ఉందని వారు ఆరోపించారు.

## వల్లంపల్లి గోదాంలో ఎరువుల నిలువల తనిఖీ

**సూర్య మేడిపల్లి**



జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశాలతో మండలంలోని వల్లంపల్లి ప్రాథమిక వ్యవ సాయ సంఘం గోదాంలో ఎరువుల నిలువలను జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ బుధవారం రోజు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పి ఓ ఎస్ మిషన్ ద్వారా మాత్రమే యూరియా అమ్మకాలు జరగాలని సూచించారు. రైతులకు నానో డీఎ పి, నానో యూరియా వాడే విధానం గురించి అవగాహన కల్పించారు. యూరియా అధికంగా వాడటం వలన భూమి కలుషితమై తద్వారా పంటలు పండే అవకాశాలు తగ్గుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ సాజిద్ అలీ, ప్రాథమిక వ్యవసాయ సంఘం చైర్మన్ రవీందర్ రావు, సీఈవో తొర్తి గోపి, సేల్స్ మెన్స్, రైతులు పాల్గొన్నారు.

## రాయితీపై వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లు.

**సూర్య, సారంగాపూర్.**

కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ ఉప పథకం 2025-26 కింద రైతులకు రాయితీపై వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లు అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఆంజనేయులు పేర్కొన్నారు. సబ్సిడీపై అందించే పనిముట్లు ఎస్సీ,ఎస్టీలకు 50% సబ్సిడీ,బీసీ లకు 40% సబ్సిడీ పై అందుబాటులో కలవన్నారు.మండల స్థాయిలో రాయితీ పై అందించే యంత్ర పరికరాలు బ్యాటరీ పంపులు 92,పెట్రోల్ పంపులు 15,రోటోవేటర్స్ 05,సీడ్ కం పెర్టిలైజర్ డ్రిల్ 1, కల్టివేటార్ కేజీ వీల్స్ 7, బండ్ పార్మెర్ 01, పవర్ వీడర్ 1, పవర్ టిల్లర్ 1 బ్రష్ కట్టర్ 01,స్ట్రా బాలర్స్ 2 అందుబాటులో ఉన్నాయన్నారు.ఆసక్తి కలిగిన రైతులు రైతు వేదికలో అప్లికేషన్ పారం,భూమి పాస్ పుస్తకం,ఆధార్ కార్డు,పాస్ పోర్ట్ సైజు ఫోటో,ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.



## వివాహానికి బట్టలతోపాటు 5 వేల ఆర్థిక సాయం అందజేసిన సామాజిక కార్యకర్త బింగి మనోజ్

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన కొత్తూరీ గంగా బాబు కుమార్తె అఖిల వివాహానికి సామాజిక కార్యకర్త బింగి మనోజ్ కుమార్ ట్రస్ట్ ఆవర్ జగన్మాత శంకర్ మల్లన్న హ్యూమన్ నెట్వర్క్ తరుపున బట్టలు 5016 అందజేశారు. అనంతరంఇటీవల అకాల మరణం పొంది స్వర్గస్తులైన వారి యొక్క కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమములో ట్రస్టు సభ్యులు యువకులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన

**సూర్య, హుజురాబాద్.**

హుజురాబాద్ పట్టణంలోని శస్త్ర పబ్లిక్ స్కూల్ లో. బుధ వారం సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు ఏ విధంగా వస్తాయి, దోమలు ఎలా వృద్ధి చెందుతాయి, వైద్యుల వద్దకు ఎప్పుడు వెళ్లాలి అనే అంశాలను వివిధ వేషాధారణల్లో విద్యార్థులు వివరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వేణుమాధవ్ మాట్లాడుతూ... వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలుతాయని, తగిన జాగ్రత్తలు తప్పనిసరి తీసుకోవాలని సూచించారు. ఇంటి ఆవరణలోని పూల కుండీలు, ప్లాస్టిక్ డబ్బాలు, డ్రమ్ములు, పరిసరాల్లోని పాత టైర్లు, టెంకాయ చిప్పల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండటం ద్వారా దోమలు వృద్ధి చెందుతాయన్నారు.వాటి వల్ల డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, టైపాడ్ లాంటి విష జ్వరాలు వస్తాయన్నారు. ప్రతి ఒక్కరు ముందస్తు జాగ్రత్తలు తప్పని సరి పాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి పథకం

# మహిళల ఆత్మవిశ్వాసానికి ఒక ప్రేరణ

### - గత ప్రభుత్వం మహిళా సంఘాలను నిర్వీర్యం చేసింది
### - నిమ్మపల్లిలో ఎరువుల దుకాణాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, కోనరావుపేట**

ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆత్మ విశ్వాసానికి ఒక ప్రేరణ అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మహిళలకు అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకం లో భాగంగా బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా విజయ భారతీ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువులు, విత్తనాల దుకాణాన్ని అధికారులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంక ల్పంతో ముందుకు పోతున్నారని తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రంలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారని అన్నారు..అనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లిలకు పెద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో వైఎస్ పావలా వడ్డీకే రుణా



లు మంజూరు చేశారని, ఐకేపీ కేంద్రాలను ప్రారంభం చేసి మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా ప్రోత్సాహం అందించారని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు 20వేల పైచిలుక కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం మహిళా సంఘంలను ఏ మాత్రం పట్టించుకోలేదని చివరికి మూడు సంవత్సరాల వడ్డీని ఎగ్గొట్టినట్లు తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగో లు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పా టు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నూతనం గా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుం దని తెలిపారు.గత పాలకుల హయాంలో నిర్వ క్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభు త్వంలో పునరుద్దరించామని అన్నారు. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.గతంలో 15 మంది మహిళలతో మహి ళా సంఘాలు ఏర్పాటు చేసుకొనేవారని అప్పుడు సంఘాలకు రూ.10వేల లోన్ ఇచ్చే వారని అన్నారు. అనాడు మహిళ సంఘంలో ఎవరైనా చనిపోతే ఆర్థిక సహాయం అందించే వారని కానీ గత పది సంవత్సరాలలో మహిళ సంఘాలను నిర్వీర్యం చేశారని అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ ద్వారా 84 కోట్లు, 2025-26 సంవత్సరానికి 58 కోట్లు బ్యాంకు లింకేజీ అందజేయడం జరిగిందని తెలిపారు.4350 సంఘాలకు 5 కోట్ల 72 లక్షల వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిం దని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ కచ్చకాయల ఎల్లయ్య,వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, తహసీల్దార్ వరలక్ష్మీ, ఎంపీ డీఓ శంకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సందీప్, మార్కెట్ డైరెక్టర్ అజీమ్ పాషా,కాంగ్రెస్ పార్టీ నాయకులు పేంతల శ్రీనివాస్,అవధూత శ్రీధర్,మానుక సత్యం,భూమేష్,కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రీడా సాంస్కృతిక గృహాల ఆవిర్భావోత్సవ వేడుకలు

**సూర్య, కరీంనగర్**



స్థానిక కొత్తపల్లి మండలంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో క్రీడా సాంస్కృతిక గృహాల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డైరెక్టర్ టి.యస్.వి.రమణ క్రీడాజ్యోతిని వెలిగించి కార్య క్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల క్రమశిక్షణలో భాగంగా విద్యార్థులను ఆజాద్, బోస్, ఠాగూర్, తిలక్ అనే నాలుగు గృహాలుగా విభజించి వాటికి హౌస్ మాస్టర్, కో హౌస్ మాస్టర్, కెప్టెన్, వైస్ కెప్టెన్లను నియమించి విద్యా ర్థులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు హౌస్‌ల వారిగా పోటీలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గృహాల వారిగా కవాతును నిర్వహించి, అతిథులకు గౌరవ వందనం చేశారు. హౌస్ మాస్టర్స్ గృహాల వారిగా పతాకాలను ఎగరవేసి, వారి బృందాన్ని పరిచయం చేశారు. విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృ తిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు నూతనంగా ఎన్నికైన విద్యా ర్థులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, రమణ, వినోద్ రావు, వి.యు.యం.ప్రసాద్, హన్మం త రావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయకర్తలు రవీంద్ర పాత్రో, భవాని, నిఖిత, హౌస్ కన్వీనర్స్ విజయ్, యస్.రాజు, సాంస్కృతిక సమన్వ యకర్త సుప్ప, హౌస్ మాస్టర్లు, హౌస్ కెప్టెన్లు. పి.ఈ.టి.లు, ఉపాధ్యాయు లు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## హలో బిసి చలో గోవా పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, కరీంనగర్**



బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో ము కరంపురలోని మహాత్మజ్యోతిబాపూలే మైదానంలో హలో బిసి చలో గోవా పోస్టర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మేమెంతో.. మాకంత అనే నినాదంతో దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని విస్తరిద్దాం అని బీసీ రిజర్వేషన్ల ఆరాధ్యులు బీపీ మండల్ ఆగస్టు 7న జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం బిపి మండల్ డే ప్రతి రాష్ట్రంలో నిర్వహిస్తున్నామని , ఈసారి ఆయన జయంతిని శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియం గోవా యూనివర్సిటీ దగ్గర సాంటాక్రోజ్ గోవాలో అఖిలభారత జాతీయ ఓబీసీ పదవ మహాసభను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరుగుతున్నట్లు తెలిపారు. ఓబిసి మహాసభ విజయవంతం చేయాలని 42 శాతం అసెంబ్లీలో ఆమోదప్పు పొందిన బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం 9వ షెడ్యూల్లో చేర్చి తెలంగాణ బీసీలకు న్యాయం చేయాలని ప్రధాన డిమాండ్లతో జాతీయ ఓబీసీ మహాసభలో అనేక తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. బీసీల అభివృద్ధి దేశాభివృద్ధిగా బీసీల జెండా ఢిల్లీ కోటపై ఎగరవేయాలని డిమాండ్లతో ప్రధానికి వినతి పత్రం సమర్పించి రాష్ట్రపతితో ఆమోదించేల చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు నా రోజు రాకేష్ చారి, యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రంగు సంపత్ గౌడ్, బియ్యని తిరుపతి బోయిని ప్రశాంత్, జ్యోతి, శ్రావణి, అరుణ, తిరుమల, రాజ్ కుమార్, గుమ్మడి శ్రీనివాస్, కుసుంబా ఆదర్శ్, చింటూ, దుప్పటపల్లి మురళి తోపాటు బీసీ సంక్షేమ,అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా విజయవంతం

**సూర్య, కరీంనగర్**




స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి )కరీంనగర్ లోని తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జి సెంటర్, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన జాబ్ డ్రైవ్‌లో 150కి పైగా అభ్యర్థులు పాల్గొన్నారని, ఈ జాబ్ డ్రైవ్‌లో Flipkart, Quess Corp, Digitide(MNC) మూడు కంపెనీలు పాల్గొన్నాయని, ఇందులో 62 మంది షార్ట్ లిస్ట్ అయినారని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.వరలక్ష్మి తెలియజేశారు. వీరిని టి.ఎస్.కే.సి. కోఆర్డినేటర్ డాక్టర్ డి. శ్రీనివాస్ టి.ఎస్.కే.సి. ఫుల్ టైం మెంటార్ జి.రాజశేఖర్, కళాశాల అధ్యాపక బృందం అభినందించినారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య, వీణవంక**



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధ వారం వీణవంక మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయ కులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన లబ్ధిదారు పూలపల్లి ఉమాదేవి ఇంటి వద్దకు కాంగ్రెస్ నేతలు వెళ్లి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.

## ఎస్సీ హాస్టల్ ఘటనపై విచారణ జరపాలి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ఎస్సీ హాస్టల్‌లో జరిగిన ఘటనపై ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని టివివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు కె. శ్రీధర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్ వార్డెన్ తన విధులను సక్రమంగా నిర్వహించడం లేదని, అందువల్లనే హాస్టల్‌లో ఉండే విద్యార్థి మద్యం సేవించడం జరిగిందని అన్నారు. పర్య వేక్షణ లేకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని, మరో సారి జరగకుండా ఉండాలంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజా వాణిలో అధికారులను కోరినట్లు తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్ కర్రె శ్రీనివాస్

**సూర్య, చొప్పదండి**

మండలంలోని రుక్మాపూర్ మాజీ సర్పంచ్ కర్రె శ్రీనివాస్ బుధవారం కాంగ్రె స్ పార్టీలో చేరారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయనకు ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు, ఎమ్మెల్యే సత్యం నిజాయితీ పాలనకు ఆకర్షితుడనై కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. రాబోవు రోజుల్లో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకా లను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ బలో పేతానికి కృషి చేయడంతో పాటు స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని అందరికి తగిన ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, గ్రామ ఇంచార్జి ముద్దం తిరుపతి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మునిగాల చందు, గ్రామశాఖ అధ్యక్షులు దొంగరి రమేష్, మార్కెట్ డైరెక్టర్ పత్తిపాక నరేష్, మాచర్ల జయంత్, పినిశెట్టి కొమురయ్య, కుమ్మరి అంజయ్య, శ్రీనివాస్, తీట్ల కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

### - టీచర్‌గా మారిన జాయింట్ సెక్రెటరీ శ్యాం ప్రసాద్ లాల్
### - ఎం జె పి పాఠశాల తనిఖీ

**సూర్య, హుజురాబాద్**

విద్యార్థులు ఇచ్చిన అభ్యసించే సమయంలో ఆత్మ న్యూన్యతాభావంతో ఉండకుండా ఆత్మవిశ్వాసంతో చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని గురుకుల పాఠశాలల జాయింట్ సెక్రెటరీ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసీ క్యాంపులో గల ఎం జె పి బాలికల పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల లో ని తరగతి గదులు, వంటగది భోజనశాల, పాఠశాల ఆవరణ తదితర ప్రాంతాలను తిరిగి పరిశీలించి పరిశుభ్రత ఎలా ఉందో చూశారు. పాఠశాల రికార్డులను పరిశీలించి పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన టీచర్‌గా మారి పదవ తరగతి విద్యార్థులకు పలు విషయాలపై అవగా హన కల్పించారు. భవిష్యత్తు బాగుండాలంటే ఏకాగ్రతతో చదవాలని బట్టి చదువులు కాకుండా విషయ అవగాహన చేసుకొని సబ్జెక్టు విషయంలో ఉన్న సందేహాలను ఉపాధ్యా యుల ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. ఇతర విషయాల పట్ల శ్రద్ధ పెట్టకుండా చదువుపైనే మనసు లగ్నం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శారద కవిత తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందిస్తాం

## - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, చొప్పదండి**

రేషన్ కార్డు కలిగి ఉండాలన్న ప్రతి పేదోడి కలను సాకారం చేస్తూ చొప్పదండి మండల కేంద్రంలోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో నూతన రేషన్ కార్డులను బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డుల ఊసే లేకుండా పేదోళ్ల పొట్ట కొట్టారని, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా నియంత పరిపాలన కొనసాగించారన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడమే కాకుండా పేదోడి కడుపు నింపాలన్న సంకల్పంతో సన్న



బియ్యం పంపిణీ చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియని ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నట్లయితే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చొప్పదండి మండలానికి సుమారు 4వేల రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఇంకా అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం 38 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, ప్యాక్స్ వైస్ చైర్మన్ ముద్దం మహేష్ గౌడ్, తహసీల్దార్ నవీన్ కుమార్, మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డి, పెరుమాళ్ళ గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, ముద్దసాని రంగన్న, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, పురం రాజేశం, కడారి శంకర్, తోడేటి డేవిడ్, మునిగాల సుధాకర్ గౌడ్, సత్తు శ్రీనివాస్, మావురపు రాములు, గుంటి స్వరూప, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

---

# పల్లెల్లో దోమల మందు పిచికారి "పాగింగ్" చేపట్టారా..?

## - గ్రామాల్లో విజృంభిస్తున్న దోమలు

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

మండలంలోని పలు గ్రామాల్లో వర్షాలకు ఇళ్ల మధ్య, రోడ్ల పక్కన పిచ్చి మొక్కలు పెరిగి, మురికి కాలువల్లో చెత్త చెదారం చేరి దోమలు విజృంభిస్తున్నాయి. గ్రామాల్లోని ఇళ్ల మధ్యలో మురుగు నిలవడంతో దోమలకు ఆవాసంగా మారాయి. దీంతో దోమలు వ్యాపించి గ్రామాల్లో ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదము పొంచి ఉంది. గ్రామాల్లో దోమల మందు పిచికారి (పాగింగ్) చేయకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

**- నిరుపయోగంగా పాగింగ్ యంత్రాలు.**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలో మొత్తం గ్రామపంచాయతీలు 24 ఉండగా అందులో ఆరేడు మేజర్ గ్రామపంచాయతీలో గతంలో పాగింగ్ యంత్రాలను కొనుగోలు చేశారు. అవి నేటికీ పని చేయక మూలనపడ్డాయి. ఇటీవల జిల్లా కలెక్టర్ చొరవతో శ్రీరాంపూర్ మండలానికి రెండు పాగింగ్ యంత్రాలు చేరాయి. వీటితో కొన్ని గ్రామాల్లో అధికారులు దోమల మందును పిచికారి చేసినప్పటికీ, మరికొన్ని గ్రామాల్లో ఇప్పటివరకు దోమల మందు పిచికారి చేయకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చాలా గ్రామాలకు పాగింగ్ యంత్రాలు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. నిరుపయోగంగా మారిన యంత్రాలకు మరమ్మతులు చేయించాలని ప్రజలు పేర్కొంటున్నారు.



**- వర్షాకాలంలో దోమల స్వైర విహారం.**

మండలంలో 24 గ్రామపంచాయతీలు ఉండగా దోమల నివారణ కోసం పాగింగ్ యంత్రాలతో దోమల మందు పిచికారి చేయకపోవడంతో చాలా గ్రామాల్లో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామస్థాయిలో ప్రత్యేక అధికారులకు గ్రామాలను అప్పగించారు. గ్రామస్థాయిలో పంచాయితీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులుగా ఉన్నారు. రోజువారి బాధ్యతలతో పాటు అదనంగా గ్రామ పాలన అప్పగించారు. వర్షాకాలం కావడంతో దోమలు విజృంభిస్తున్నాయి. అయితే దోమలు వృద్ధి చెందక ముందే ప్రజలు రోగాల బారిన పడకముందే దోమల మందు పిచికారి చేయాలని ఆలస్యం అయితే" చేతులు కాలాక- ఆకులు పట్టుకున్నట్లు" ఉంటుందని ప్రజలు వాపోతున్నారు. గ్రామాల్లోని నిరుపయోగంగా ఉన్న యంత్రాలకు మరమ్మతులు చేయించి దోమల నివారణకు మందులు పిచికారి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

---

# గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేరు

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, మేడిపల్లి/ భీమారం**

ఉమ్మడి మేడిపల్లి, భీమారం రెండు మండలాలలో బుధవారం రోజు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో కలిసి మేడిపల్లి మండల కేంద్రంలోని పివిఆర్ గార్డెన్లో మండలంలోని గ్రామాల పేదలకు 479 కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. భీమారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 411 కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డుల జారీ కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వ విప్ ములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజల జీవనం కొనసాగించాలంటే రేషన్ కార్డులు చాలా ముఖ్యమైనవని అన్నారు. ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇల్లు, ప్రభుత్వ ఉచిత పథకాలు అమలుకు రేషన్ కార్డులు ప్రామాణికంగా ఉంటాయని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ కార్డుల ద్వారా మన ప్రజా ప్రభుత్వము సన్న బియ్యం సరఫరా చేస్తుందన్నారు. పేదవాడు సన్నబియ్యాన్ని తృప్తిగా





తినాలని సంకల్పంతో సన్నబియ్య పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో పేదవాడికి ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. మేము పట్నంలో ఉండి రాజకీయాలు చేయడం లేదని నిత్యం పల్లెలలో ప్రజల మధ్యలో ఉండి ప్రజల బాగోగులు చూస్తున్న ప్రభుత్వం మాది అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలలోనే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతులకు పంటల రుణమాఫీ వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జీవాకర్, ఏఎంసీ చైర్మన్ వినోద్ కుమార్ యాదవ్, డి సి హెచ్ ఓ జితేందర్ రెడ్డి, తహసిల్దార్లు మునీందర్, రవి కిరణ్, ఆర్ ఐ లు ప్రవీణ్ కుమార్, రమేష్, రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, నాయకులు , కార్యకర్తలు ప్రజలు. పాల్గొన్నారు.

---



# వైభవంగా పల్లె ప్రతిమ పివి రావు కుమార్తె వివాహం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు కూతురు సాధ్విక అవి నాష్ వివాహం బుధవారం పెద్దపల్లి రాఘవాపూర్ రాధకృష్ణ కన్వెన్షన్ హాల్ లో అంగరంగ వైభవం జరిగింది. ఈ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, శైలజ, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, తాసి ల్దార్లు పి.సుమన్, దత్తు ప్రసాద్, రామ్మోహన్, ఎంపీడీవో బద్రి శైలజ రాణి, ఎంపీఓ దేవరకొండ ఉమేష్, విద్యుత్ ఏఈ మహేందర్ రెడ్డి లతో పాటు సింగరేణి శ్రీరాపూర్ జీఎం మునగంటి శ్రీనివాస్, అర్జీ-3 జీఎం నరేంద్ర. సుధాకర్ రావు, ఏపీఏ జీఎం కొలిపాక.నాగేశ్వర్ రావు, రెస్క్యూ జీఎం కే.శ్రీనివాస్ రెడ్డి, ఏజీఎం, డిజీఎం లు పల్లెర్ల.నాగేశ్వరరావు, మచ్చగిరి. నరేందర్, చిట్టా వెంకటరమణ, జంగేటి.రాజశేఖర్, బానోత్ కర్ణ, శఫరుద్దీన్ ఎం రామ్మోహన్, సుదర్శనం, శబరుద్దీన్, వీర రెడ్డి, రవీందర్‌రెడ్డిలతో పాటు పలు విభాగాలకు చెందిన ప్రభుత్వ అధికారులు, పోలీసుల ఉన్నతా ధికారులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ పాత్రికేయులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభ ఏర్పాట్ల పరిశీలన

## - అంతర్గాం, పాలకుర్తి మండలాల్లో 13 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ

## - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

అంతర్గాం మండలం ముర్మూర్‌లో ఆయకట్టు స్థిరీకరణ కోసం నిర్మించిన రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభ ఏర్పాట్లను బుధవారం రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి పరిశీలించారు. గోలివాడ గ్రామంలో క్రీడా ప్రాంగణం, అంబేద్కర్ చౌరస్తా మైదానంలో రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ అంతర్గాం మండలం ముర్మూరు ప్రాంతంలో ఎస్సారెస్పీ కాలువలు 17ఎల్, 27 ఎల్ క్రింద పాలకుర్తి, అంతర్గాం మండలం లో ఉన్న 13,386 ఎకరాల చివరి ఆయకట్టు భూములకు స్థిరీకరణ కోసం నిర్మించిన రామగుండం ఎత్తిపోతల పథకం పూర్తయినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టును నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభిస్తారని, ఆగస్టు 3న పెద్దపల్లి జిల్లాలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇతర మంత్రుల పర్యటనకు అవకాశం ఉందని చెప్పారు. రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం, నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు వంటి కార్యక్రమాలను ఒకే చోట నిర్వహించేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ డి.వేణు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్వామి, తహసిల్దారులు రవీందర్, ఈశ్వర్ తదితలతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బిసి కులగణనపై బీజేపీ వైఖరిని తెలపాలి

## - మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు

**సూర్య సిరిసిల్ల టౌన్**

18వ శతాబ్దంలో ప్రతి ఒక్కరు చదువుకోవాలని తపించిన మహాత్మ జ్యోతిరావు పూలే స్పూర్తితో 21వ శతాబ్దంలో రాహుల్ గాంధీ కులగణనలో బీసీ కులగణన చేయాలని ఉద్యమిస్తున్నాడని మాజీ రాజ్యసభ సభ్యుడు,మాజీ పిసిసి అధ్యక్షులు వి. హనుమంతరావు అన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి బీసీ కులణన జరగలేదని 21వ శతాబ్దంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో బీసీ కులగణనకు ఉద్యమించడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద రాహుల్ గాంధీ చిత్రపటానికి ఇరవై ఒక్క బిందెలతో పాలాభిషేకం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ పిసిసి అధ్యక్షుడు వి హనుమంతరావు హాజరై రాహుల్ గాంధీ చిత్రపటానికి బిందెలతో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ఇప్పటివరకు కులగణన జరగలేదని,బీసీలకు అనేక బాధలు ఉన్నాయని ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ప్రధాని మోడీని కోరినప్పటికీ పట్టించుకోలేదన్నారు. పేదల బాధల్ని తెలుసుకో



వడానికి కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 4500 కిలోమీటర్లు రాహుల్ గాంధీ పాదయాత్ర చేసినట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే బీసీ కులగణన జరగాలని రాహుల్ గాంధీ నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి తీర్మానం పంపారని గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్, బిజెపిలు ముస్లింల రిజర్వేషన్ ను వ్యతిరేకిస్తూ హిందూ దేశంగా మార్చాలని చూస్తున్నట్లు తెలిపారు. నాటి స్వాతంత్రం కోసం గాంధీ వెంట మౌలానా అబ్దుల్ లాంటివాళ్ళు ఎంతోమంది ఉన్నారని అప్పుడే అర్థమైంది ఈ దేశం సెక్యూలర్ దేశమని అందరూ కలిసి ఉండాలని కోరారు. భారతదేశంలో ప్రతి ఒక్కరు చదువుకోవాలని మహాత్మా జ్యోతిరావు పూలే తప్పించాడని అదే కోవలో 21వ శతాబ్దంలో రాహుల్ గాంధీ కులగణన జరగాలని ఉద్యమిస్తున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలు ఎక్కువ గెలవాలని బిజెపికి చిత్తశుద్ధి ఉంటే బిజెపి పాలిత రాష్ట్రాలలో బీసీ కులగణన జరపాలని హనుమంతరావు డిమాండ్ చేశారు. బీసీ కులగణన కోసం ఆగస్టు 5,6 తేదీలలో జంతర్ మంతర్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి పేదవాడు ఢిల్లీకి రావాలని తాడో పేడో తేల్చుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యులు సంగీతం శ్రీనివాస్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర్య దేవరాజు,సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూపరెడ్డి,బోప్ప దేవయ్య,కొడం అమర్నాథ్,రాపల్లి కళ్యాణ్,గుండ్లపెల్లి గౌతమ్, ఆడెపు చంద్రకళ,మడుపు శ్రీదేవి,కల్లూరి చందన, తస్మా పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు

**సూర్య జమ్మికుంట**



హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ పోలేని సత్యనారాయణ రావు అనవసర విమర్శలు చేస్తున్నాడని కాంగ్రెస్ నాయకుల ఆరోపించారు సత్యనారాయణ రావు సీనియర్ రాజకీయ నాయకుడు అయి ఉండి వ్యక్తిగత విషయాలు పప్పుచారు తినే వ్యక్తి అని ఆసందర్భంగా మాట్లాడిన విమర్శలను తీవ్రంగా ఖండించారు ప్రణవ్ బాబు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజల వద్దకు చేరే విధంగా శాయశక్తుల కృషి చేస్తున్నారని వారిని అసభ్యంగా మాట్లాడడం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడినందుకు వారి మాటలు ఉపసవరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు మోలుగూరి సదయ్య డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గూడే పు సారంగపాణి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర రమేష్, టీపీసీసీ ప్రచార సభ్యులు సాయిని రవి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ సలీం, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మ్యాన్ కార్యదర్శి పింగిలి రాకేష్, జమ్మికుంట మాజీ వార్డ్ మెంబర్ చంద్రగిరి శ్రీనివాస్, జమ్మికుంట మండలం మహిళా అధ్యక్షురాలు తోట సప్న , మార్కెట్ డైరెక్టర్ సదానందం, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మహేష్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అయోధ్య గౌడ్, పొనగంటి రవీందర్, బుర్ర కుమార్ గౌడ్, దొగ్గల భాస్కర్ , కొండు బిక్షపతి, మహ్మద్ కలీం, పొన్నగంటి విష్ణువర్ధన్, ఉడుగుల మల్లయ్య, పాతకాల అనిల్,యట్ల అశోక్,, రోమల రాజకుమార్, మ్యాకమల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన దావ వసంత

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన బొల్లారపు రాజమ్మ అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు దావ వసంత బుధవారం పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన పూడూరు రాజయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు, జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు ఎండబెట్ల ప్రసాద్, తెలంగాణ ఉద్యమకారులు సాంబార్ గంగాధర్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సాగి సత్య0 రావు,మ్యాకల గంగాలచ్చం , బర్ల గంగాధర్ తదితరులు ఉన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర వాటర్ ప్లాంట్ ప్రారంభం

**సూర్య, వీణవంక**




వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర (ఎస్ఆర్ఆర్) మినరల్ వాటర్ ప్లాంట్ ను బుధవారం కవి, గాయకులు టిపిసిసి సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు తాగునీరు లేక చల్లూరు కి వెళ్లి తెచ్చుకుంటూ పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను గమనించిన మల్లారెడ్డిపల్లి గ్రామానికి వి6 టివి రిపోర్టర్ దూలం అంజిగౌడ్ తన సహాయ సహకారంతో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గౌడ సంఘం కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం సమ్మన్న గౌడ్(ఎస్ఆర్ఆర్) శ్రీ రాజరాజేశ్వర మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం ఒక మంచి నిర్ణయమని, ఈ సదావకాశాన్ని మల్లారెడ్డిపల్లి గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మల సమ్మన్న ముదిరాజ్, వీణవంక మండల ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు పల్లెర్ల కిరణ్ గుప్తా, గుమ్మడి సంపత్, కిన్నెర మల్లేష్, దూలం కిరణ్, పూదరి కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధికి కృషి

### - వి. ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. బుధవారం ఆయన హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా పలు వార్డులు తిరిగి రోగులకు ఆసుపత్రిలో అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నారాయణ రెడ్డిని ఆసుపత్రికి కావలసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాటాడుతూ హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎస్డిఎఫ్ ఫండ్ ద్వారా హుజురాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి చెరొక 15 లక్షల రూపాయల చొప్పున 30 లక్షలు కేటాయించామని, అవి పనులు పూర్తి అయ్యాయని అన్నారు. శానిటేషన్, మెయింటినెన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, 100 డెలివరీలు ఈ మధ్య కాలంలో జరిగాయని, రోగులకు మరింత భరోసా ఇచ్చేలా సేవలు అందించాలని డాక్టర్లను కోరారు. హాస్పిటల్ అభివృద్ధికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి మరిన్ని నిధులు తీసుకొస్తామని అన్నారు. గతంలో ఉన్నదానికంటే ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కారం చూపిస్తున్నామని, డాక్టర్ల కొరత లేకుండా చూసుకుంటామని, దీనిపై కలెక్టర్, డిఎంహెచ్ఓ తో మాట్లాడామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

**సూర్య,రాయికల**



మండలం లోని వీరాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,కాంగ్రెస్ నాయకులు బొలిశెట్టి గంగారం మరణించగా,వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి తాటిపత్రి జీవన్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోమ వెంకటేష్, సుందరగిరి గంగాధర్,దుంపల నర్సిరెడ్డి,నీలి మహేందర్,షేక్ ఇస్మాయిల్,షేక్ మలికూ,దిండిగాల రామస్వామి,మాధ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య గ్రామంలో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం అయోధ్య గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల ఆధార్ నమోదు,అప్డేట్ కొరకు ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆధార్ నమోదు కేంద్రం సూపర్వైజర్ గంట్యాల ప్రవీణ్ మాట్లాడుతూ 5- 7 సంవత్సరాల పిల్లలకు ఆధార్ అప్డేట్ కు ఎటువంటి ఛార్జీ లేకుండా ఉచిత ంగా ఆధార్ అప్డేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. 7 సంవత్సరాలు దాటిన విద్యార్థులకు సాధారణ రుసుముతో అప్డేట్,అదేవిధంగా గ్రామ ప్రజలు బయోమెట్రిక్ అప్డేట్,ఫోన్ నెంబర్,చిరునామా, పుట్టిన తేదీలో మార్పులు సాధారణ రుసుముతో చేయబడును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయోధ్య మాజీ గ్రామ సర్పంచ్ జీవన్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరేందర్, ఉపాధ్యాయులు రాజ్ మహమ్మద్,శ్రీనివాస్,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గంగజల, గ్రామ కారోబార్ రాజేందర్,పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మూలన పై అవగాహన

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల కేంద్రంలోని ప్రణుతి జూనియర్ కళాశాలలో గంజాయి,మత్తు పదార్థాల పైన,బెట్టింగ్ యాప్స్,మొబైల్ పైన సైనిక గ్రూప్ సభ్యులు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్క విద్యార్థి కూడా డ్రగ్స్ మాయలో పడకుండా ఉండాలని,మాదక ద్రవ్యాలను ఎట్టి పరిస్థితుల్లో సేవించరాదనీ,బెట్టింగ్ యాప్స్ కి ప్రతి ఒక్కరు కూడా దూరంగా ఉండాలనీ అవగాహన కల్పించారు. భారతదేశం ను డ్రగ్స్ లేని సమాజంగా మనమంతా కలిసి నిర్మిద్దాం అని,మీ దృష్టికి మత్తు పదార్థాలను స్వీకరిస్తున్నట్టు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని,లేదంటే డయల్ తెలంగాణ పోలీస్ 112 కాల్ చేసి సమాచారాన్ని తెలపాలని సూచించారు. అలాగే మిలటరీ జాబ్స్ కి,తెలంగాణ స్టేట్ పోలీస్ జాబ్స్ కి ప్రిపేర్ అయ్యే ప్రతి ఒక్క అభ్యర్థికి కూడా సైనిక గ్రూప్ అండగా ఉంటుందని జగిత్యాల ఇంచార్జ్ పంచతి బాలరాజు తెలిపారు. ఈ సదస్సును పురస్కరించుకొని ఇటీవలే ఆర్మీ నుండి రిటైర్డ్ అయిన మాజీ సైనిక అధికారి భూపతిపూర్ గ్రామానికి చెందిన నూకల మల్లేశంని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తిరుపతి,పోలీస్ కానిస్టేబుల్ మనోజ్,శ్రీ నేతాజీ యూత్ అధ్యక్షులు అస్లాం,నరేష్, మధు, రాజేందర్, వేణుగోపాల్,కే. శేఖర్,రాజశేఖర్, వినయ్,లెక్చరర్ బృందం పాల్గొన్నారు.

## రాయితీ పై యంత్ర పరికరాల కొరకు,మహిళా రైతుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య ఎండపల్లి**



మండలంలోని రైతులకు కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీ కరణ ఉప పథకం ఎస్ఎంఎఎం కింద రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేయుటకు, రైతుల నుండి దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుంది. సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మహేష్ మాట్లాడుతూ, సన్న, చిన్నకారు, ఎస్సీ, ఎస్టీ లకు చెందిన మహిళా రైతులకు 50% రాయితీ, మిగతా రైతులకు 40% రాయితీ లభిస్తుందని, రాయితీపై అందించే యంత్ర పరికరాల వివరాలు ,సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్, 3,బ్రష్ కట్టర్ 2,పవర్ టిల్లర్ 1,రోటవేటర్స్ 7,స్ట్రా బేలర్ (గడ్డి కట్టలు కట్టు యంత్రం)1,బ్యాటరీ స్ప్రేయర్స్ 123,పవర్ స్ప్రేయర్స్ 20,పవర్ వీడర్ 1,కేజీ వీల్స్ ,కల్టివేటర్ ,డిస్క్ హ్యారో,రోటో పడ్లర్,ఎం బి ప్లవ్ 9, అందుబాటులో ఉన్నాయని ఆసక్తి కలిగిన రైతులు మండల వ్యసాయాధికారి లేదా విస్తరణ అధికారులని సంప్రదించాలని ఒక ప్రకటనలో కోరారు.

# యువతి యువకులు తల్లిదండ్రుల మాటను గౌరవించాలి

## - ఏఎస్పీ చైతన్య రెడ్డి

సూర్య- బిక్కనూర్



నేటి యువతీ యువకులు తమ తల్లి దండ్రులను గౌరవించాలని అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి విద్యార్థులకు సూచించారు. బుధవారం మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విద్యాలయంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ చైతన్యరెడ్డి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా చట్ట విరుద్ధమని,విద్యార్థినిలకు గృహ హింస చట్టాలు,ఫోక్సో చట్టాలు,సైబర్ నేరాల నివారణ,షి టీమ్స్,అత్యవసర సమయంలో డయల్ 100 చేయాలని,మహిళలు చిన్న పిల్లలపై జరుగుతున్న అత్యానేరాలు,లైంగిక వేధింపులు,బాల్య వివాహాలు,రోడ్డు ప్రమాదాల నివారణ, డ్రంక్ అండ్ డ్రైవ్ సెల్ఫోన్ డ్రైవింగ్, మాదాక ద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి పట్టొద్దని, సెల్ ఫోన్స్, యూట్యూబ్,ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్,సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా సామాజిక అంశంలపై పోలీస్ కళాబృంద ఇంచార్జ్ రామంచ తిరుపతి, శేషారావు లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్, ప్రిన్సిపాల్ శ్రీలత,ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి పొలం బాట

### - టీజీఎన్పీడీసీఎల్ డిఈ విజయ సారథి

సూర్య ఎల్లారెడ్డి



టీజీఎన్పీడీసీఎల్ విద్యుత్ డిఈ విజయ సారథి ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు బుధవారం పొలం బాట పట్టారు. ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల పేట గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు, వెల్లుట్ల పేట గ్రామ రైతులతో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలోనే డిఈ విజయ సారథి మాట్లాడారు గ్రామాల్లో రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా పరిష్కరించడానికి పొలం బాట అని అన్నారు,విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారికి మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకుంటే కలిగే లాభాలపై అధికారులు రైతులకు వివరించారు. ట్రాన్స్ఫార్మర్ పైన ఉన్న లూస్ లైన్‌లను సరిచేసి, పోల్‌కూ పోల్ మధ్య వైర్లు తగలకుండా స్పేసర్స్ బిగించుట,. రైతులకు తడి చేతులతో స్టార్టర్ బాక్సులు ముట్టుకోకూడదని, ఐరన్ స్టార్టర్ బాక్సులు బదులు ప్లాస్టిక్ స్టార్టర్స్‌ను పెట్టుకోవాలని తెలియజేసినట్లు వెల్లడించారు. విద్యుత్ లైన్ మెన్‌కూ చెప్పకుండా ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఎలాంటి మరమ్మతులు చెయ్యకూడదని రైతులకూ అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి విద్యుత్ ఏడిఏ నాగేంద్ర ప్రసాద్, విద్యుత్ ఏఈ వెంకటస్వామి, లైన్మెన్ కాశిరాం, రవీందర్, అసిస్టెంట్ లైన్మెన్‌తో పాటు గ్రామంలోని రైతులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

సూర్య ఎండపల్లి



ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు బుధవారం ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలోని ఎస్సార్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన పార్టీ చేరికల కార్యక్రమంలో ఉమ్మడి వెల్గటూర్,ధర్మారం మండలాలకు చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పార్టీలోకి రాగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉండేడ గ్రామం నుండి మాజీ సర్పంచ్ లు మొదలుకొని బారిగా యువత పార్టీలోకి రావడం జరిగింది,మంత్రి అడ్లూరి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి రావడం శుభ పరిణామం అని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయపథాన నడిపించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన స్టూడెంట్స్

సూర్య కోనరావుపేట



బీ అథ్లెటిక్స్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు కోనరావుపేట మండలం నిజామాబాద్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు అథెటిక్స్ అసోసి యేషన్ సెక్రటరీ బొజ్జ చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాలేజీ గ్రౌండ్ లో నిర్వహించిన జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో మండలంలోని నిజామాబాద్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు నందు అండర్ 16 షాట్ పుట్ లో , జైశ్వాల్ ,కల్యాణి లు అండర్ 14 విభాగంలో ట్రైతలోన్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఆగస్టు 3,4 తేదీల్లో హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని పిఈటి అజయ్ కుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను హెచ్ఎం షాబుద్దీన్, ఉపాధ్యాయులు అభినందించారు.

## పాఠశాలలకు అదనపు తెలుగు, హిందీ ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలి

సూర్య,రాయికల్



సర్దుబాటు,డిప్యూటేషన్ నియామకాల్లో, సర్దుబాటు, డిప్యూటేషన్స్‌లలో 200 పైన సంఖ్య గల పాఠశాలలకు అదనపు తెలుగు,హిందీ, అన్ని సబ్జెక్టులకు పోస్టులు మంజూరు చేయాలని కోరుతూ రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులుకు ఉపాధ్యాయులు వినతి పత్రం అందజేశారు. మండలంలోన భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో జరిగిన రాయికల్,మేడిపల్లి,భీమారం మండలాల హిందీ ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం విరామ సమయంలో హిందీ ఉపాధ్యాయులందరు మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులుకు తమ సమస్యలు విన్నవించుకున్నారు.ప్రాథమిక పాఠశాల స్థాయిలో హిందీనీ ప్రవేశపెట్టి తెలుగు,హిందీ పండితులను నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణీ,రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, పిఆర్టీయు మండల ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, వసంత రావు,సయీద్ పాషా,జోంగోని రాజేశం, శంకరయ్య, నీలిమ,జంగిలి రాజేశం,కూరగాయల సురేష్, సుజాత,ధనలక్ష్మి,నారాయణ,రమేష్, గంగాధర్, మారుతి,నరహరి కాంప్లెక్స్ హిందీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం

సూర్య,కోనరావుపేట

పేద విద్యార్థిని చదువు కోసం అవసరమైన ఫీజు చెల్లించేందుకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన దుంపెట నాగరాజు – రమ దంపతుల కుమార్తె దక్షిత మధ్యప్రదేశ్ లోని కత్ని లో గల ఆల్ ఇండియా సైనిక్ పాఠశాల లో 7 వ తరగతి చదువుతుంది. 7 వ తరగతి కోసం 2 లక్షల 50 వేలకు పైగా ఫీజు చెల్లించాల్సి ఉండగా, తమది పేద కుటుంబం అని, తమ కుమార్తె చదువుకు ఆర్థిక సహాయం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను విద్యార్థిని తల్లి దండ్రులు వేడుకున్నారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ విద్యార్థిని దక్షిత చదువు నిమిత్తం 1 లక్ష రూపాయల చెక్కును సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఛాంబర్ లో విద్యార్థిని తండ్రి నాగరాజు కు అందజేశారు. ఉన్నత చదువులు చదివేందుకు దక్షిత కు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు దక్షిత తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మహానంది అవార్డు గ్రహీతలకు పాత్రికేయుల ఆత్మీయ సన్మానం

సూర్య గంభీరావుపేట



గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన చేపూరి సంతోష్ చారి, నర్మాలకు చెందినబొంగు మల్లేశం యాదవ్ లు ఇద్దరు పాత్రికేయ మిత్రులు ఇటీవల హైదరాబాద్ త్యాగరాయ గాన కళ వేదికలో తెలుగు వెలుగు మహానంది అవార్డులను స్వీకరించిన సందర్భంగా మండల విలేకరుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ రంగంలో అధునాతన పాటిస్తూ మల్లేశం యాదవ్, వడ్రంగి కళ్ళ నైపుణ్యంలో రాణిస్తున్న సంతోష్ చారి లను వీరికి శాలువాలతో పాత్రికేయులు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పాపగారి యాదగిరి గౌడ్, ఐజెయు అధ్యక్షుడు ఎర్ర శ్రీనివాస్, 143 అధ్యక్షుడు అబ్దుల్ రహీం తదితర పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## సి.ఎం.ఆర్ చెక్కు ను అందజేసిన మాజీ జడ్పీ చైర్ పర్సన్ వసంత

సూర్య,రాయికల్



రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన పంతెంగి లక్ష్మీకి బి.ఆర్.ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సహకారంతో సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్ ను జిల్లా తాజా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు, నాయకులు హన్మండ్ల మహేష్,మోర వెంకటేశ్వర్లు, సాగర్ రావు,సత్యం రావు,రాజి రెడ్డి,సాయి రెడ్డి, బక్కన్న, నర్సయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాడే మోసిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

సూర్య బోయినిపల్లి



మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ అతికం లచ్చయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురై, బుధవారం పరమాపదించగా వారి అంతక్రియలకు హాజరై,పాడే మోసారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సనుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొండయ్య, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్జూ, మాజీ సర్పంచ్ చిందం రమేష్,సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్, కొండగట్టు మాజీ డైరెక్టర్ ముగ్దం కవిత-రవి, బీసీ,ఎస్సి సెల్ అధ్యక్షులు గురిజాల కోటి, కన్నం సాగర్,యువజన అధ్యక్షులు భూం రెడ్డి, మాజీ సర్పంచ్, నాగుల శ్రీనివాస్ పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్టల పై ప్రతి ఒక్కరు అవగాహనా కల్గి ఉండాలి

సూర్య ఎలిగేడు



చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలని తహసీల్దార్ యాకన్నా అన్నారు. మండలంలోని శివ పల్లి గ్రామంలో బుధవారం నిర్వ హించిన సివిల్ రైట్స్‌డేలో ఆయన పాల్గోని మాట్లాడారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనా పై అరా తీశారు. ఈ సమావేశంలో, ఎస్సి వెల్ఫేర్ అది. కారి అంజయ్య, గిర్దవర్ చంద్రశేఖర్,అంగన్వాడీ టీచర్లు, పోలీసు సిబ్బంది, అంబేద్కర్ సంఘం నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కోనరావుపేట ఓడ్డెర కాలనీలో ప్రబలిన విష జ్వరాలు

### - 20 రోజులుగా పెరుగుతున్న జ్వరాలు - ఇద్దరికి డెంగీ నిర్ధారణ

సూర్య కోనరావుపేట

కొనరావుపేట మండలకేంద్రంలో విషజ్వరాలు ప్రబలుతున్నాయి. గత ఇరవై రోజులుగా వడ్డెర కాలనీలో ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నారు. వీరిలో ఇద్దరికి డెంగీగా నిర్ధారణ అయినట్లు తెలిసింది. కోనరావుపేట మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో సుమారు 20 మంది జ్వరాలతో బాధపడుతున్నారు. గత 20 రోజుల నుంచి ఒకరి తర్వాత మరొకరు జ్వరాల బారిన పడుతున్నారు. వడ్డెర కాలనీకి చెందిన శివరాత్రి లక్ష్మికి డెంగీ జ్వరం రాగా సిరిసిల్ల జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చింది.